కథ

"వదినా...ఇంకో రెండేళ్లలో ప్రళయం వస్తుందిట కదా..."అంటూ పక్కింట్లోకి వెళ్లింది కమల.


"అవును అందరూ చెప్పుకుంటుంటే విన్నాను. టివిల్లో కూడా శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. అప్పుడింక మనం ఉండం. మన పిల్లలు ఏమయిపోతారో...? ఏమో అని భయంగా వుంది" అంది లక్ష్మి.

అసలే మా అత్తమామలు పెద్ద వయసు వాళ్లు. నా పిల్లలు ముగ్గురూ మధ్య వయసు వాళ్లే. కోడళ్లూ కూతుళ్లూ మనవలూ అందరూ మంచి పొజిషన్లో ఉన్నారు. ఇంకొంతమంది మనవలు మంచి చదువుల్లో ఉన్నారు. కష్టపడి కట్టుకున్న బంగళా, ఆస్థులూ అన్నీ ఏమయిపోతాయో అని అంది తిరిగి.

"నాకూ అదే గాబరాగా ఉంది. మొన్ననేగా రాయలసీమలో వచ్చిన ప్ర

# ప్రళయం వచ్చింది

- చింతపెంట కమల



ళయానికి ఎందరో బలై పోయారు. ఆ సంఘటనలు టివిలో చూసిన నాకు మనసు ద్రవించి పోయింది. అసలే మా అబ్బాయిలు పరాయిదేశంలో ఉన్నారు. అక్కడే వస్తుందో... ఇక్కడే వస్తుందో...? ఎక్కడ వస్తుందో కూడా తెలియదు. అక్కడికీ దైవజ్ఞ సిద్ధాంతులు అలా రాకుండా ఉండటానికి యజ్ఞాలూ హోమాలూ చేస్తారని చెపుతున్నారు కానీ ఏం చెప్పగలం? ఎప్పటికప్పుడు చాలా రకాల యజ్ఞాలూ చేస్తూనే ఉన్నారు. అయినా కానీ సునామీలూ భూకంపాలూ అకాల వర్షపాతాలూ వచ్చి జనం బలైపోతునే ఉన్నారు. అలా వస్తే మనం ఏమయి పోతామో... ఏమో...? ఇంత కాలం కలిసి మెలిసి ఉన్నాం. అంటూ దేశంలో జరిగిన ప్రమాదాలూ ఘోరాలూ వగైరాలన్నీ చర్చించుకున్నారు. ఇంక వస్తావదినా... వంట చెయ్యాలి. అంటూ తన ఇంట్లోకి వెళ్లబోయింది కమల.

వచ్చేది వర్షాకాలమే కదా...వర్షాలేం రావులే. ఎండలు ఎక్కువగా ఉంటే హాయిగా తలుపులు వేసుకుని ఎసి వేసుకుని పడుకోవచ్చులే....నువ్వేం అధైర్యపడకు. అయినా ఇంకా రెండేళ్ల మాటకదా...ఈ లోగా మామనవరాలి పెళ్లి చేసేస్తాను. మా అత్త మామలు కూడా సంతోషిస్తారు. ముని మనవరాలి పెళ్లి చూసి ఆ పిల్లకివ్వాల్సినవన్నీ ఇచ్చేస్తే. కొంత భారమూ తగ్గుతుంది. ఇంటిల్లిపాదీ ఆ ముద్దుముచ్చట్లతో సంతోషంగా గడిపెయ్యవచ్చు. అయినా మన తెలంగాణాకి వర్షాలే తక్కువ. ఇంక మన హైదరాబాదుకు వరదలే వస్తాయి. ములగడానికి నదులేం లేవుగా....పొంగిపోయి కాలువ కట్టలు కొట్టుకుపోయి ఊళ్లోకి నీళ్లు రావటానికి...అంది లక్ష్మి కమలను గేటు



దాకా సాగనంపుతూ.

“ఆ...ఏం చెప్పగలం? పదేళ్లకిందట పెద్దగా వానలు వచ్చి, మురికి కాలువలు మూసేసి వాటిపై అక్రమంగా ఇళ్లు కట్టుకున్నందువల్ల నీళ్లన్నీ కాలనీల్లోనే నిలిచిపోతే, అవన్నీ ఇళ్లలోకి వచ్చినందువల్ల పెద్దపెద్ద ఆఫీసర్లే తిప్పలుపడ్డారు. ఇళ్లలోంచి బైటకు రావటానికి ఇంక మామూలుగా కురిసే వానల కయితే రోడ్లన్నీ జల యమమయితే, కార్లు ఉన్న వాళ్లు కూడా తిప్పలు పడుతూ ఎలాగోలాగ ఇళ్లకు చేరుకున్నారు. ఇంక బీదవాళ్ల సంగతి సరేసరి. మురికి నీళ్లన్నీ ఇళ్లలోకి వస్తే వాటితో చాలా తిప్పలు పడుతున్నారు ఇప్పటికీ. అంటూ తన ఇంట్లోకి వెళ్లింది.

ప్రళయం వచ్చేలోగా తన ఆస్థినంతా ఎలా కాపాడుకోవాలో ఆలోచించి ఆపద్ధతి ప్రకారం చెయ్యటానికి మర్నాడే మొదలు పెట్టాలని నిర్ణయించుకుని నిద్రకొరిగింది. అనుకోకుండా ఆ రాత్రే కుండ పోతగా వర్షం వచ్చి నందున అందరి ఇళ్లూ మునిగి పోయాయి. పెద్ద పెద్ద బంగళాలూ కార్లూ వగైరాలన్నీ మునిగిపోయి, ఎవరి ఇల్లు ఎక్కడ ఉందో తెలియకుండా పోయింది.

ఎవరెలా ఉన్నా లక్ష్మి మటుకు ప్రాణాలతో బైటపడి నీళ్లలో తేలుతూ మునుగుతూ ఉంది. ఇంతలో కమల పరిస్థితి కూడా అలాగే అయి తేలుతూ లక్ష్మి దగ్గరకు చేరుకుంది.

‘అయ్యో...వదినా మునిగి పోతున్నావా...? నేను వస్తున్నానుండు” అంటూ తను చిన్నప్పుడు ఈత నేర్చుకున్నం దున ఈదుకుంటూ లక్ష్మిదగ్గరకు వెళ్లి ఆమెను పట్టుకుంది. ‘‘వదినా...నువ్వసలే సన్నగా ఉన్నావు. అందులోనూ నీ కాస్త అనారోగ్యం కూడా ఉంది. నేనయితే పుష్టిగా ఉన్నాను కాబట్టి నాకేం ఫరవాలేదు. నువ్వు నా వీపు మీద కూర్చో, నేను నిన్ను జాగ్రత్తగా ఎత్తయిన ప్రదేశానికి తీసుకువెడతాను అంటూ బలవంతంగా తన వీపుపై కూర్చో పెట్టుకుని

నెమ్మదిగా ఈదసాగింది.

పొందిగ్గా కూర్చున్న లక్ష్మి తన బట్టలు పిండుకుని, పెనఎండ కాస్తున్నందున తలారబెట్టుకుంటూ "మొత్తానికి నీ పేరును సార్థకం చేసుకున్నావు. కమల అంటే తామర పువ్వు అని అర్థం వస్తుంది. నా పేరు ఎలాగూ లక్ష్మీకదా. ఇప్పుడు నా పరిస్థితి తామర పువ్వులా భద్రంగా కూర్చున్న లక్ష్మీదేవి పద్ధతిలా ఉంది. మనవాళ్లు మనకీ పేర్లు పెట్టినందున, ఈ సంకటస్థితిలో సార్థక నామాలయ్యాయి. నువ్వు ఉన్నావు కాబట్టి సరిపోయింది. లేకపోతే నాపని ఏమయ్యేదో...? అంది ఆనందిస్తూ.

అదిగోచూడు బ్రతికిన జనాలు చెట్ల కొమ్మలపైన చేరి తమ వాళ్ల కోసం ఆర్తనాదాలుచేస్తున్నారు. మా నాన్న నాకు ఈత నేర్పకపోతే మనిద్దరం కూడా వాళ్ల పక్క చేరటమో...లేకుంటే నీళ్లలో మునిగిపోవటమో జరిగేది. ఈ మధ్య పప్పు ధాన్యాల ధరలు పెరిగిపోయాయి విపరీతంగా ఇంకా పెంచుతారంటే ఈ మధ్యనే ముఖ్యమైన పప్పులన్నీ కాని, వాటికి ఆముదం రాసి, ప్లాస్టిక్ పేపర్లలో భద్రంగా మూటకట్టి పెద్ద డ్రమ్ములో వేసి, నీరు చొరబడని ప్రదేశంలో దాచాను. ఈ రోజుల్లో నగలూ పట్టుచీరలకంటే అవే ముఖ్యమైనవిగా అనిపించాయి. నగలేమీ కావు. బ్యాంకులాకర్లలో ఉంటాయి కాబట్టి వాటిని బ్యాంకు వాళ్లే కాపాడతారు. పట్టుచీరలన్నీ నానిపోయినా తరువాత డ్రైవాష్‌కి ఇచ్చుకోవచ్చు. ఓసారి అడుక్కంటూ వెళ్లి వాటిని చూసు కుందామంటే నువ్వు మునిగిపోతేవావే అని భయంగా ఉంది అంది కమల.

నీకు పుణ్యం ఉంటుంది తల్లీ...ఆ పప్పుల కోసం నన్ను నీళ్లలోకి వదలకు హాయిగా వెచ్చగా కూర్చున్నా నన్న మాటేకానీ, మా వాళ్లంతా ఏమయ్యారో అని ఆదుర్దాగా ఉంది. మా అత్త మామలు ఈ మధ్యనాతో అన్నారు. ఈ కాలం పిల్లలకి చదువుల్లో పోటీ ఎక్కువ అయి, ఎక్కువ సమయం కాలేజీలకు వెళ్లి రావటం వచ్చిన దగ్గరనుండీ చదువూ...టివిలో వచ్చే లలితకళలూ సంగీతంలో పాల్గొని నెగ్గాలనే పట్టుదలతో విశ్రాంతి లేకుండా శ్రమ పడుతున్నారు. పూర్వంలాగా ఖాళీ లేనందున బంధువుల్నీ బంధాలనూ మర్చి పోతున్నారు. ముందు తరాలకి తెలియటానికి "వంశవృక్షం" రాయించి గోడకు తగిలించి ఏదో ఓ టైములో చూసి, మా తదనంతరం అవసరమైన సమయాల్లో ఉపయోగించుకుంటారు అన్నారు.

ఆవిడెవో తయారు చేస్తోందని తెలిసినా, ఆ...నాకెందుకులే అని ఊరుకున్నాను. మా వాళ్లు ఏ పక్కనో బ్రతికే ఉంటారు. నేను మునిగి పోయానంటే ముందు ముందు మా అందరి పేర్లూ కూడా మర్చిపోతారు. ఎలాగోలాగ నన్ను సురక్షిత ప్రాంతానికి చేర్చు. మా పిల్లలు నీకు మల్లేనే స్విమ్మింగ్‌లో ఫస్టు వచ్చారు కాబట్టి ఎక్కడో అక్కడ భద్రంగా ఉంటారు."

"వదినా...నువ్విప్పుడు అనుకునీ ఏం లాభంలేదు. దూరంగా ఉన్నారు కదా అని నేను మాపిల్లలకు వీలు నామాలూ, వంశవృక్షాలూ అందచేసాను. పిల్లల పెళ్లిళ్లకూ వాటికీ మూడు తరాల వాళ్ల పేర్లు కావాల్సి వస్తాయి కదా అని. ఈ మధ్య ఏమయిందో తెలుసా...? మా చుట్టం చనిపోయాడూ వాళ్ల కొడుకు వచ్చాడు. దూరాన ఉన్నందున బంధుత్వాల్నీ, రాకపోకల్నీ మర్చిపోయాడు. ఈ రోజుల్లో చుట్టాలకంటే, ఫ్రెండ్స్‌కే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. తీరా వచ్చాక వాళ్లనాన్నచనిపోయారని చెప్పటానికి ఎవరి ఫోను నంబర్లూ తెలియవు. నాతో కొంత పరిచయం ఉన్నందువల్ల వెంటనే నాతో చెప్పి. నువ్వు పంపిన "వంశవృక్షం" ఉందంటూ నాకు చూపించారు. నువ్వు వాళ్లందరిపేర్లూ చెపుతావా? అని అడుగుతే, కొందరి పేర్లు చెప్పి మిగతా వారికి నేను చెపుతానులే అన్నాను.

మనలో పక్షిణీ దార్లూ వగైరా లందరూ ఉంటారుకదా. వాళ్లకి మీ నాన్న చనిపోయినట్లు చెప్పకపోతే బాగుండదు. ఎవరి ఆపేక్షలు వాళ్లవీ...అంటూ, అందరికీ తెలియ చెప్పాను. అప్పుడు వాళ్లంతా తిరిగి అతనికి ఫోను చేసి తమ చుట్టరికాన్ని తెలుపుతూ సానుభూతి వాక్యాలతో పలికె సరికి, అతను ఆశ్చర్యపోతూ మా నాన్నగారికి ఇంతమంది ఆత్మీయులు ఉన్నారా...? ఇక్కడేమో కార్యక్రమం జరగాలంటే మూడు తరాల వాళ్ల పేర్లు కావాలంటున్నారు. అవన్నీ చెపుతారా...?అన్నాడు. అలా ఉంది పరిస్థితి.

"ఇవన్నీ నేను ఆలోచించలేదు. ఇక ముందు ఆ ప్రయత్నాలు చేస్తాలే. బతికుంటే బలుసాకన్న తిని బ్రతకవచ్చు" అనే సామెత ఇప్పుడు నిజమనిపిస్తోంది. ఇప్పటికి తెలుసుకున్నాను. నేను లక్ష్మినయినా, బురదలో పుట్టిన పంకజనం లేకుంటే లక్ష్మికి వైభవం ఉందని అదిగో ఆగట్టుపైన మా పిల్లలు నుంచుని అరుస్తున్నారు. నన్ను వాళ్ల దగ్గరకు చేర్చి, నీ పప్పులూ అవీ జాగ్రత్తగా ఉన్నాయో లేదో చూసుకో" అంటూ తన వాళ్లని చూసి "బేబీ...చిన్నా...." అంటూ గట్టిగా పిలిచింది వాళ్లని.

ఆవిడకేకలకు ఇంట్లో అందరూ తలుపులు తీసుకుని ఆమె దగ్గరకు వచ్చారు. ఏమయింది? నానీ... అంటూ చుట్టూ చేరారు. వాళ్లందరినీ చూసి, ఆ...ఇప్పటి వరకూ నేను కలగన్నానా...? నిజంగా జరిగి ఉంటే ఏమయేదో తెలిసివచ్చింది. అంటూ మంచినీళ్లు తాగి, ఏదో పీడకల వస్తే ఆ భయంలో అలా అరిచాను.

అయినా ఇక నుండీ మీరంతా నన్ను నానీ అనీ...గ్రాండ్ ఫా అనీ గ్రాండ్ మా అనీ పిలిచి విష్ చేసి వెళ్లిపోక, శుభ్రంగా అందరినీ తెలుగులో పిలవండి. ఇక ముందు రోజూ ఒక పదినిమిషాలయినా అందరం ఒక చోట కూర్చుని మనతాత ముత్తాతల ముచ్చట్లు చర్చించుకుందాం. మీ తరం వాళ్లు మరీ అందకుండా బిజీగా అయిపోతున్నారు. "కొత్తడాక్టరు కంటే పాత రోగినయం" అంటారు కదా! అలాగే మనకంతా పెద్ద ముదుసలులే వాళ్ల అనుభవాలు చెప్పి, మనల్ని చిక్కుల్లో ఇరుక్కోకుండా రక్షిస్తూ ఉంటారు.

ఇంక వెళ్లిపడుకోండి. అని చెప్పి తనవాళ్లందరినీ అక్కున చేర్చుకుని, ఎవరి గదుల్లోకి వారిని పపి తను ముందు చెయ్యాల్సిన అర్జంటు పనులన్నీ ఆలోచించుకుంటూ నిద్రలోకొరిగింది లక్ష్మి.

●

ఆవిడెవో తయారు చేస్తోందని తెలిసినా, ఆ...నాకెందుకులే అని ఊరుకున్నాను. మా వాళ్లు ఏ పక్కనో బ్రతికే ఉంటారు. నేను మునిగి పోయానంటే ముందు ముందు మా అందరి పేర్లూ కూడా మర్చిపోతారు. ఎలాగోలాగ నన్ను సురక్షిత ప్రాంతానికి చేర్చు. మా పిల్లలు నీకు మల్లేనే స్విమ్మింగ్‌లో ఫస్టు వచ్చారు కాబట్టి ఎక్కడో అక్కడ భద్రంగా ఉంటారు."